జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 29-1-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 231 పేజీలు: 4 వెల : రూ.7



## కోర్టు కానిస్టేబుళ్ల.. రాజీ దందా!

* స్టేషన్లలో కోర్టు కానిస్టేబుళ్లే కీలకం
* ఎన్నో ఏళ్ల నుంచి పాతుకుపోయిన కొందరు పోలీసులు
* వాయిదాలు పడేలా చూస్తామని కక్షిదారుల వద్ద కాసులు వసూలు
* పలాసలో నారాయణమంత్రం జపిస్తేనే పనులు

**పలాస/శ్రీకాకుళం క్రైం, జనవరి 28(వార్త):** నేరస్థులకు శిక్షలు పడటంలో కోర్టు డ్యూటీ పోలీసుల పాత్ర కీలకం. సరైన సాక్షాలను వాంగ్మూలాలు, సాంకేతిక ఆధారాలు సేకరించి కోర్టులో సమర్పించి నేరస్థులకు శిక్ష పడేలా చూడాలి. కోర్టు విధులకు గాను ప్రతి పోలీస్‌స్టేషన్ నుంచి ఒక కానిస్టేబుల్‌ను నియమిస్తారు. అయితే జిల్లాలో కొందరు పోలీసులు కోర్టు డ్యూటీ అంటూ ఎన్నో ఏళ్ల నుంచి పాతుకు పోయారు. అయితే కొందరు కోర్టు కానిస్టేబుళ్లు తమ విధులను పక్కన పెట్టి కాసులు వచ్చే మార్గాలను ఎంచుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. వీరే లాయర్ల అవతారం ఎత్తుతున్నారు. కక్షిదారులు, అతని తరపున న్యాయవాదితో సంబంధం లేకుండా నేరుగా మీకేసు రాజీ చేయిస్తానని చెబుతూ ఇరువర్గాల నుంచి డబ్బులు గుంజుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. తనకు లాయర్లతో సత్సంబంధాలు ఉన్నాయని, కేసులు రాజీయే కాకుండా వాయిదాలు వేయిస్తానని కక్షిదారులకు నమ్మబలుకుతున్నారట. ఒక కానిస్టేబుల్ రెండు లేదా మూడు సంవత్సరాలలో బదిలీ కావాల్సి ఉంటుంది. అయితే జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్లలో అంతకన్నా ఎక్కువ సంవత్సరాలు ఈ కోర్టు కానిస్టేబుళ్లు విధులు నిర్వహిస్తున్నారు. వీరు ఏం చెబితే అదే మాట ఆ స్టేషన్‌లో చెల్లుబాటు అవుతుందట. దీనికి కారణం ఏంటంటే వారికి పలు సెక్షన్లపై పట్టు ఉండడమే. దీన్ని అదునుగా చేసుకుని వారు ఆడింటే ఆట.. పాడిందే పాటగా మారిందని తోటి సిబ్బందే వాపోతున్నారు. పలాసలో ఓ కోర్టు కానిస్టేబుల్ అయితే ఏకంగా ఎనిమిదేళ్లుగా పాతుకుపోయారు. ఇదెలా సాధ్యమో ఆ పెరుమాళుకే ఎరుక. మనోడిపై పలు ఆరోపణలు వినిపిస్తున్నా జిల్లా పోలీసు అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని ఆ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న తోటి సిబ్బంది బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. అక్కడ నారాయణ మంత్రం జపిస్తే తప్ప పనులు కూడా జరగవట. అనేక సంవత్సరాలుగా కోర్టుల చుట్టూ తిరుగుతూ విధులు నిర్వహిస్తుండడంతో లాయర్ కన్నా మేమే నయం.. అన్న మాదిరిగా కొందరు కోర్టు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు వ్యవహరిస్తున్నారు.



## జిల్లా పోలీసుల పనితీరు.. అభినందనీయం



* ప్రతి జిల్లాకో సైబర్ పోలీస్ స్టేషన్
* గంజాయి మూలాలపై ఉక్కుపాదం
* అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ
* ఏపీ డీజీపీ ద్వారక తిరుమల రావు

శ్రీకాకుళం క్రైం, జనవరి 28 (వార్త): శ్రీకాకుళం జిల్లాలో పోలీసుల అత్యుత్తమ పనితీరు అభినందనీయం. ప్రజలకు పారదర్శకంగా మెరుగైన సేవలు అందిస్తున్నారు. జిల్లాలో శాంతిభద్రతలు పూర్తిస్థాయిలో అదుపులో ఉన్నాయి.. అని ఏపీ డీజీపీ ద్వారక తిరుమలరావు అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా మంగళవారం రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు శ్రీకాకుళం జిల్లాకు విచ్చేశారు. శ్రీకాకుళం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాల్లో గల పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సంకల్పం పేరిట మత్తు మదార్థాల వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం కల్పించి మత్తు పదార్థాల వినియోగం నియంత్రణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళలు చిన్నారులపై జరిగే నేరాలపై, సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాద నివారణ చర్యలు, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు ఒక సైబర్ పోలీస్ స్టేషన్‌ని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామాల్లో విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి సైబర్ నేరాలు, మోసగాళ్లు వలలో పడకుండా వారిని జాగృతి చేయడం జరుగుతుందన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది చట్ట ప్రకారంగా లేదని గమనించాలని తెలిపారు. మహిళలు మైనర్ బాలికలు వృద్ధులు పై జరుగుతున్న లైంగిక దాడులు కేసులలో నేరస్థులకు శిక్ష పడేందుకు ప్రత్యేక సెషన్ కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు జరిగాయని వివరించారు. జిల్లాలో 460 సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని గతడాదిలో 520 సీసీ కెమెరాలు ఇప్పటివరకు అదనంగా ఏర్పాటు చేశామని,డ్రోన్ ఉపయోగం పెరిగిందని చెప్పారు. దాతలు సహకారంతో మార్చి 31 తేదీ నాటికి ఒక లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు లక్ష్యంగా చేసుకున్నామన్నారు. గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈగల్ టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక టాస్క్‌ఫోర్సు ద్వారా గంజాయి మూలాలను కనిపెట్టి ప్రధాన చెక్‌పోస్టులు, ముఖ్య కూడలిలో వాహన తనిఖీలు నిర్వహించి, గంజాయి అక్రమ రవాణా,నిల్వలను పూర్తిస్థాయిలో నియంత్రిస్తున్నామన్నారు. ఆరోగ్య రక్ష కింద జిల్లా పోలీసులకు ఆరోగ్య పరీక్షలు చేయించి, డిజిటల్ హెల్త్ కార్డుల జారీ చేయడం జరిగిందని, తద్వారా ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని డీజీపీ దృష్టికి ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పి.శ్రీనివాసరావు, కెవి రమణ, డీఎస్పీలు, సీఐలు, విజయనగరం జోన్ ఈడి ఏ విజయ కుమార్, విశాఖపట్నం రీజియన్ ఆర్ఎం బి.అప్పల నాయుడు, ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## త్వరలో వైసీపీ దుకాణం బంద్

* జగన్‌ను తల్లీ, చెల్లే నమ్మడం లేదు
* విశాఖ రైల్వే జోన్‌పై గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం ఏం చేసింది
* చంద్రబాబు.. రాష్ట్రానికే బ్రాండ్
* దావోస్ పర్యటనకు ముందే ఏపీకి రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు
* అమరావతిలో కట్టడాలకు విశాఖ స్టీల్ ఐరన్
* జూన్‌లోనే తల్లికి వందనం
* సిక్కోలు సుందరీకరణ పనులు సత్వరమే పూర్తి
* రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించాలి
* రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

5లో

## విస్తరణం



5లో

* పెద్దపాడు రోడ్డు విస్తరణలో ఉద్రిక్తత
* పనులను అడ్డుకున్న స్థానికులు
* పోలీసులు, స్థానికులు మధ్య వాగ్వాదం, తోపులాట
* కొందరిని అదుపులోకి తీసుకుని పనులు ప్రారంభం

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కాంట్రాక్టు వాహనం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాకుళం, జనవరి 28(వార్త):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో 0-18 సంవత్సరాల వయస్సు గల స్కూల్, అంగన్‌వాడీ పిల్లలకు చికిత్స నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో, టెక్కలి జిల్లా ఆసుపత్రి ఆవరణలో ఉన్న బాల భవిత కేంద్రాలకు పిల్లలను తీసుకుని వచ్చి మరల తీసుకువెళ్లుటకు 2 హైరింగ్(కాంట్రాక్టు)వాహనాల ఏర్పాటుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వి.బాల మురళీకృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ వాహనం 7 నుంచి 8 సీట్ల వరకు ఉండాలని తెలిపారు. వాహనానికి నెలకు అరవై వేల రూపాయలు (60,000/-) అద్దె చెల్లిస్తామని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్ నెంబర్లు 8106419580, 8333047999 సంప్రదించాలని సూచించారు.

# కళల జాతర రథసప్తమి వేడుక

**-ఫిబ్రవరి 3న ఆర్ట్స్ కళాశాల వేదిక**

**-ప్రవేశం ఉచితం.. అందరూ ఆహ్వానితులే**

**శ్రీకాకుళం, జనవరి 28(వార్త):** రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర పండుగగా ప్రకటించిన అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి కోసం జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా మూడు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఈనెల 3వ తేదీన నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రాథమికంగా ప్రకటించారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 10:30 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమాలను వీక్షించేందుకు ప్రవేశం ఉచితం. పార్కింగ్ కోసం కోడి రామ్మూర్తి స్టేడియంను సిద్ధం చేస్తున్నారు. ఆర్ట్స్ కళాశాలలో ఫుడ్ స్టాల్స్ కూడా అందుబాటులో ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన కళాకారులు ఈ వేడుకలలో ప్రదర్శనలు ఇవ్వనున్నారు. క్లాసికల్ సంగీతం, నృత్యం, ఫోక్ డ్యాన్స్, వెస్టన్ డ్యాన్స్ వంటి అనేక రకాల కార్యక్రమాలు జరుగుతాయి. పెద్ద ఎత్తున బాణాసంచా వెలుగులతో కార్యక్రమాలు ముగుస్తాయి. ప్రముఖ గాయకులు మంగ్లీ, జాతీయస్థాయి సంగీత కళాకారులు, నర్తకులు ఈ వేడుకకు హాజరవుతున్నారు. ప్రాథమికంగా ఖరారైన




ఆ కార్యక్రమాల వివరాలిలా ఉన్నాయి. ఫిబ్రవరి మూడో తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఆరోహి స్కూల్ ఆఫ్ మ్యూజిక్ బృందం సినీ లైట్ క్లాసికల్ మ్యూజిక్ తో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయి. 3.15 గంటలకు దుంప ఈశ్వర్ ఆధ్వర్యంలో సినీ క్లాసికల్ మ్యూజిక్, 3.30 నుంచి యామిని కృష్ణ ఆధ్వర్యంలో క్లాసికల్ వోకల్ ప్రదర్శన ఉంటుంది. 3.45 నుంచి 4 గంటల వరకు పరిమళ గ్రూప్ ఆధ్వర్యంలో క్లాసికల్, ఫోక్ డాన్స్, 4.00 గంటల వరకూ శ్రీమతి అనురాధ ఆధ్వర్యంలో క్లాసికల్ డాన్స్, 4.15 నుంచి 4.45 వరకు సుందరంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాక్సోఫోన్ సంగీత ప్రదర్శన ఉంటాయి. 4.45 నుంచి మావుడూరు శ్రీనివాస శర్మ క్లాసికల్ వయోలిన్, 5.15 గంటలకు లక్ష్మి గణపతి శర్మచే సినీ క్లాసికల్ మ్యూజిక్, 5.45 కు నీరజ సుబ్రహ్మణ్యం తో క్లాసికల్ డాన్స్, 6.00 గంటలకు రఘుపాత్రుని శ్రీకాంత్ క్లాసికల్ డాన్స్, 6.30కి సాంప్రదాయం కూచిపూడి గురుకులం యోగ డాన్స్, 7.00కి సభా కార్యక్రమం లెజర్ షో, 8.00కి జోష్ శివ వెస్టన్ డాన్స్, 8.15కి ప్రముఖ గాయని మంగ్లీ బృందంతో సిని మ్యూజిక్, 10.15కి పెద్ద ఎత్తున బాణాసంచా వెలుగులతో కార్యక్రమం ముగుస్తుంది.

# నిధుల దుర్వినియోగంపై డీఎల్‌పీవో విచారణ



**వజ్రపుకొత్తూరు, జనవరి 28(వార్త):** వజ్రపుకొత్తూరు మండలంలోని గోవిందపురం-పూండీ గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగంపై డీఎల్‌పీవో మంగళవారం విచారణ చేపట్టారు. ఎటువంటి పనులు చేపట్టకుండనే పంచాయతీ నిధులు దాదాపు 32 లక్షల రూపాయల నిధులు సర్పంచ్ దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తూ గ్రామానికి చెందిన మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ గత పరిష్కార వేదికలో ఫిర్యాదుచేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎల్‌పీవో మంగళవారం పంచాయతి కార్యాలయాన్ని వచ్చి వివిధ రికార్డులు పరిశీలించి, విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన తగు చర్యలు చేపడుతామని డీఎల్‌పీవో గోపిబాల చేపట్టారు.

**అభియోగాలివీ..**

– గ్రామ పంచాయతీలో 2021 నుండి నేటివరకు నిధులు 32 లక్షల సాధారణ, కేంద్ర ఆర్థిక నిధులు దారి మళ్లింపు వారు సొంత ఖాతాలోకి జమ.

– 2021-2024 ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి పంచాయతీ తీర్మానం లేకుండా సొంత ఖాతాలకు నిధులు మళ్ళించి సొంతానికి వాడుకున్నారు.

– పారిశుద్ధ కార్మికుల ( క్లాప్ మిత్ర ) యొక్క గౌరవ వేతనం కార్మికుడి ఖాతాలోకి వెయ్యకుండా సర్పంచ్ సొంత ఖాతాలోకి మళ్లించారు.

– 2021 - 2024 ఆర్థిక సంవత్సరంలో దుర్వినియోగం అయిన నిధులు కూడా పూర్తిస్థాయి విచారణ చేయమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, ఉపసర్పంచ్ గుంట సత్యం, విఘ్నేష్, వార్డు నెంబరు గొర్లె గణేష్, పాలిన నాగేశ్వరరావు, గజ్జల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# వివిధ జిల్లాల యువతతో సాంస్కృతిక మార్పిడి

**శ్రీకాకుళం, జనవరి 28(వార్త):** భారత ప్రభుత్వం యువజన వ్యవహారములు క్రీడలు అంతృత్వ శాఖ మై భారత్ నెహ్రూ యువ కేంద్ర శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సెమినార్ హాల్ చిలకపాలెం యందు (కర్నూలు నుండి శ్రీకాకుళం వచ్చిన యువతియువకులు) ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్సేంజ్ కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించడం అయినది జిల్లా ఉపాధి కల్పన అధికారి కె సుధ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొని యువత మరియు స్థానిక నివాసితుల మధ్య అర్థవంతమైన బంధాలు మరియు స్నేహాలను సృష్టించడానికి ప్రయత్నిస్తుందని, అదే సమయంలో ఆతిథ్య జిల్లా సంప్రదాయాలు మరియు సాంస్కృతిక వారసత్వాన్ని అర్థం చేసుకోవడానికి మరియు అభినందించడానికి అవకాశాలను అందిస్తుందని వైవిధ్యమైన, బహు భాషా మరియు బహుళ - సాంస్కృతికమైన, ఇంకా భాగస్వామ్య సంప్రదాయాలు, సంస్కృతి మరియు విలువల యొక్క పురాతన బంధాలతో ముడిపడి ఉన్న దేశం లేదు. విభిన్న ప్రాంతాల ప్రజలు మరియు జీవన విధానాల మధ్య మెరుగైన మరియు నిరంతర పరస్పర పరస్పర చర్య ద్వారా ఇటువంటి బంధాలు బలోపేతం కావాలి, తద్వారా భారతదేశం వంటి సాంస్కృతికంగా ప్రత్యేక దేశంలో వివిధ జిల్లాల ప్రజల మధ్య పరస్పరతను ప్రోత్సహిస్తుంది మరియు సుసంపన్నమైన విలువ వ్యవస్థను సురక్షిస్తుందన్నారు. నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ కె.వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ ఈ




కార్యక్రమం ఉద్దేశించి వివరిస్తూ జిల్లా స్థాయి జత చేయడం జిల్లా స్థాయి జతలతో సంబంధం లేకుండా ఉంటుంది. సంస్కృతి, టూరిజం, భాష, విద్య, వాణిజ్యం మొదలైన రంగాలలో పరస్పర మార్పిడి ద్వారా ప్రజలను కనెక్ట్ చేసే వార్షిక కార్యక్రమాలలో వివిధ రాష్ట్రాలు మరియు జిల్లాలను అనుసంధానించడానికి ఈ కార్యాచరణ చాలా ఉపయోగకరంగా ఉంటుందని మరియు పౌరులు భారతదేశం ఒక్కటే అని గ్రహించేటప్పుడు చాలా పెద్ద సంఖ్యలో రాష్ట్రాలు/%ఖు%ల సాంస్కృతిక వైవిధ్యాన్ని అనుభవించగలరు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యాలు మన దేశం యొక్క భిన్నత్వంలో ఏకత్వాన్ని జరుపుకోవడం మరియు మన దేశ ప్రజల మధ్య సాంప్రదాయకంగా ఉన్న భావోద్వేగ బంధాలను కొనసాగించడం మరియు బలోపేతం చేయడమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అధినేత దుర్గాప్రసాద్ రాజు, సెట్‌శ్రీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి ఇ ఒ, బి వి ప్రసాద్ రావు డా.జి టి చంద్రశేఖర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, నెహ్రూ యువ కేంద్ర గణాంకధికారి కార్యక్రమ సహాయకులు డి శ్రీనివాసరావు, కె మధుకర్, కర్నూలు జిల్లాకి చెందిన యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## వేరుశనగలో యాజమాన్య పద్ధతులు చేపట్టాలి

**మెళియాపుట్టి, జనవరి 28(వార్త):** రైతులు వేరుశనగ, నువ్వులు పంటలపై తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల తదితర అంశాలపై పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల వెంకట మధుబాబు తెలియపరిచారు. వ్యవసాయధికారి దానకర్ణుడి ఆధ్వర్యంలో మంగళవారం గొప్పిలి, గోకర్ణపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ అపరాల పంటల పూతదశలో 13-0-45 ఎరువును ఒక ఎకరాకు ఒక కేజీ చొప్పున పిచికారి చేయటం వలన దిగుబడి పెంచుకోవచ్చునన్నారు. వేరుశెనగలు, జిప్సం ఎరువును 200 కేజీలు ఎకరానికి విధిగా వాడాలని, జిప్సం వాడటం వలన అధిక దిగుబడి సాధించవచ్చునని, సస్యరక్షణ చర్యలు విధిగా చేపట్టాలని కోరారు. స్పింక్లేర్ పైపులు రైతులకి ఎవరికైనా కావాలంటే రైతూసేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అనేక అంశాలను తెలియపరిచారు. కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి దానకర్ణుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు వాసు, పావని రైతులు తదితరులున్నారు.

## సర్టిఫికెట్ కోర్సు ప్రారంభం




**శ్రీకాకుళం, జనవరి 28(వార్త):** శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో బోటనీ విభాగాధిపతి ఎస్.రుద్రమరాణి "మోడ్రన్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ "అనే నూతన సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న జనాభాకు అవసరమైన ఆహారాన్ని అందించాలంటే సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులు అవలంబించడం సరిపోదని, కొత్త వ్యవసాయ పద్ధతుల అవసరము ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ముఖ్యఅతిథి పి.రేవతి మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. గౌరవ అతిథి వై.సూర్యకుమారి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వచ్చిన కొత్త పద్ధతులు, సాంకేతికత, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ సి.హెచ్ కృష్ణారావు, ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీమతి టి.ఆదిలక్ష్మి, బోటనీ అధ్యాపకులు సిహెచ్.సునీత, ఏ.వైష్ణవి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్లో డిజిటల్ టైమ్ బోర్డు




**ఇచ్ఛాపురం, జనవరి 28(వార్త):** స్థానిక రైల్వే స్టేషన్లో ఎట్టకేలకు డిజిటల్ టైం బోర్డు ఏర్పాటుచేశారు. ఫిబ్రవరి 3 న ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ విజిట్ నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా డిజిటల్ టైం బోర్డు ఏర్పాటు చేశారు.

## ఎగుమతులు, దిగుమతులపై దృష్టి సారించాలి

**పలాస, జనవరి 28(వార్త):** పరిశ్రమల ఎగుమతులు, దిగుమతులపై దృష్టి సారించాలని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు మంగళవారం ఆయన విజయవాడలో గుణదలలో ఉన్న ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎండి శేఖర్ బాబు, జీఎం హనుమనాయక్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిస్థితులను సమీక్షించారు. విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో కార్గో లాజిస్టిక్ సర్వీసులను ప్రారంభించడానికి తగు చర్యలు వీలైనంత వేగంగా తీసుకోవాలని, సిమెంట్ ప్రొక్యూర్మెంట్‌ని సమీక్షించాలని సూచించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## లాలా లజపతిరాయ్‌కి ఘన నివాళులు

**ఇచ్ఛాపురం, జనవరి 28(వార్త):** శాంతినికేతన్ స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో పంజాబ్ కేసరి లాలా లజపతిరాయ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ కె. సి. పూరి ఉపాధ్యాయులు సురేఖ, విశ్వ హిందూ పరిషత్ జయకృష్ణ, పాక తులసి దాస్, లోకేష్ పాల్గొన్నారు.





## మూగ జీవాలైన పశువులకు వైద్యం అవసరం

**గార, జనవరి 28(వార్త):** మూగ జీవాలైన పశువులకు వైద్యం అవసరమని గుర్తించి పశువైద్యాశాలలు లేని గ్రామాల్లో ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. గార మండలం శ్రీకూర్మం పంచాయతీ జల్లపేట గ్రామంలో పశుశంవర్ధక ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరానికి ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక అతిధిగా హాజరై కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, చికిత్స తో పాటు వాటికి కావలసిన మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి, ఏ హెచ్ ఏ, విఏఎస్, జీఎం, డాక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన జగదీష్



**వంగర, జనవరి 28(వార్త):** రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సోదరుడు కోండ్రు జగదీష్ మంగళవారం పలువురిని పరామర్శించారు. వంగర మండలంలోని అరసాడ గ్రామానికి చెందిన ముగ్గు వెంకటస్వామి, లచ్చుబుక్త సత్యనారాయణ ఇటీవల మరణించారు. ఆయా కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో లచ్చుభుక్త కృష్ణమూర్తి, మజ్జి వెంకటనాయుడు, ఎం.గణపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు విజయ వారాహి యాగం



**ఇచ్ఛాపురం, జనవరి 28(వార్త):** హిందూ ధార్మిక సభ, వారాహి యాగం సంబంధించిన పోస్టర్లు హిందూ ధార్మిక సేవా సమితి వ్యవస్థపకులు బాలబ్రహ్మానంద సరస్వతీ వారి ఆశ్రమంలో ఆవిష్కరించారు. ఈనెల 30న పాతాలసిద్దేశ్వరఆలయ సమీపంలో హిందూ ధార్మిక మహా సభ, వారాహి యాగం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌బాబుకు 16 మంది పీఠాధిపతులతో వేద ఆశీర్వచన సన్మానం జరుగుతుందని తెలిపారు. వివిధ భక్తసంఘాలు, ఇస్కాన్, చిన్మయమిషన్, రామకృష్ణ మిస్సన్ సభ్యులు పాల్గొంటారని చెప్పారు. అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

## వసతి గృహంలో పరిశుభ్రత పాటించండి

**సంతబొమ్మాళి, జనవరి 28(వార్త):** వసతి గృహం పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి ఈ.అనురాధ అన్నారు. సంతబొమ్మాళి, నౌపడ బీసీ వసతి గృహలను ఆమె మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డ్ లను పరిశీలించారు. అనంతరం బాలుర వసతి గృహం లోపల పరిసరాల ను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. బాత్ రూమ్ ల వద్ద ఉన్న చెత్త ను చూసి మీరేమి చేస్తున్నారని సిబ్బందిని ప్రశ్నించారు. చెట్ల కొమ్మలను తొలగించాలని సంక్షేమ అధికారి రామారావుకు ఆమె సూచించారు. అనంతరం ఇటీవల జిల్లా కలెక్టర్ స్పెషల్ గ్రాంట్ క్రింద ఇచ్చిన నిధులు తో చేపట్టిన పనులను ఆమె స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం నౌపడ వసతి గృహం లో స్పెషల్ గ్రాంట్ పనులను పరిశీలించారు. దోమలు రాకుండా కిటికీలకు మెస్సులు, విద్యార్థులు గదులలో, విద్యుత్ పనులు చూసి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంక్షేమ అధికారులు బి.రామారావు, ఎస్.ఆనందరావు, సిబ్బంది ఉన్నారు.



# అభివృద్ధి పథంలో ఏపీ : కలమట



**కొత్తూరు, జనవరి 28(వార్త):** పాతపట్నం నియోజకవర్గం , కొత్తూరు మండల కేంద్రంలోని కలమట కాంప్లెక్స్ లో మంగళవారం నాడు శ్రీకాకుళం జిల్లా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన ఏడు నెలల్లో సుమారు ఐదు లక్షల కోట్ల రుపాయలు పెట్టిబడులు తెచ్చి రాష్ట్రన్ని బ్రాండ్ ఏపీ గా మార్చిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ది అని పేర్కొన్నారు. 2014-19 మధ్య 11.4 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తెస్తే తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలను భయబ్రాంతులకు గురి చేసి. రాష్ట్రం నుంచి పంపించేశారు.రాష్ట్రంలో ఉన్న రహదారులను పూర్తిగా పట్టించుకోకుండా వదిలేశారు. కానీ మన ప్రభుత్వం వచ్చిన వెంటనే 1061 కోట్ల రుపాయలతో రోడ్లు మరమ్మత్తుల పనులు ప్రారంభించి నేటికీ 61% పనులు పూర్తి అయ్యాయి మితగా పనులు ఫిబ్రవరి ఆఖరి వారానికి పూర్తి చేస్తాం.

సోమవారం నాటికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను.యువగాళం పాదయాత్రతో లోకేష్ అంటే ఏంటో అయన పనితనం ఏంటో నిరూపించుకున్నారు.సంక్షోభంలో అవకాశాన్ని చూసుకోవాలనే ముఖ్యమంత్రి ఆలోచనలలతో యువగాళం పాదయాత్ర ముందుకు సాగించారు.లోకేష్ పాదయాత్ర ప్రారంభించి 3132కిమీ పూర్తి చేసారు. 11 ఉమ్మడి జిల్లాలలో 97 నియోజకవర్గలలో 2097గ్రామాల్లో యువగాళం పాదయాత్ర సాగింది. గత వైస్సార్సీపీ ప్రభుత్వం పాదయాత్రలో ఎన్నో ఇబ్బందులు పెట్టారు. మాట్లాడితే మైక్ తీసుకొన్నారు, నుల్చుంటే బెంచ్ తీసుకొన్నారు. అక్రమ కేసులు పెట్టారు, అనుచరులపై దాడులు చేసారు. ప్రత్యేక్షంగా పరోక్షంగా ఎన్ని ఇబ్బందులు పెట్టి పాదయాత్రను ఆపాలని చుసిన సరే వెనక్కి తిరిగి చూడకుండా అన్నింటి ఎదుర్కొని ముందుకు సాగి యువగాళం పాదయాత్ర విజయవంతం చేసి. ప్రజలకు భరోసా ఇచ్చి రాష్ట్రములో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. రెడ్ బుక్ అనే ఒక్క మాటకు గత ప్రభుత్వం లో అక్రమాలు చేసిన అక్రమార్కుల గుండెల్లో సింహస్వప్నం అయ్యారు అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్లేమ్మ సర్పంచ్ లోతుగడ్డ భగవాన్ దాస్ నాయుడు,మునకాల సంతోష్,మరియు మండల టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్చి31 నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**-హౌసింగ్ డిపార్ట్‌మెంట్ సోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ చెన్నూరు మల్లేశ్వరరావు**



**మందస, జనవరి 28(వార్త):** గృహ నిర్మాణ లబ్ధిదారులు 2019వ సంవత్సరం నుండి 2024వ సంవత్సరం మధ్యలో నిలిచిపోయిన కాలనీ ఇళ్ళ నిర్మాణాలను మార్చి 31నాటికి పూర్తి చేయాలని హౌసింగ్ డిపార్ట్ మెంట్ సోషల్ డెవలప్ మెంట్ స్పెషలిస్ట్ చెన్నూరు మల్లేశ్వర రావు కోరారు. మందసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సమయంలో ఆగిపోయిన ఇల్లు నిర్మాణాలు పూర్తి చేస్తే బిల్లులు చెల్లించబడతాయన్నారు. ప్రస్తుతం ఇల్లు నిర్మాణాలు చేపట్టినప్పటికీ బిల్లులు పడుతున్నాయని, ఇబ్బందులు ఏమి లేవన్నారు. మార్చి 31 నాటికి ఇల్లు నిర్మాణం పూర్తి చేయకపోతే బిల్లులు ఆగిపోతాయన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసి, అందరికి గృహమే లక్ష్యంగా పేద వాడి సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. లబ్ధిదారులకు ఏమైనా సందేహాలు కాని ఇబ్బందులు కలిగి ఉంటె దయచేసి 9949256501 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. పండగలకు, వినోదాలకు అప్పులు చేసి దుబారా అప్పులు చేస్తున్నారని, సొంత ఇంటికోసం అప్పులు చేసి ఇల్లు నిర్మిస్తే తప్పేమిలేదని హితవు పలికారు. ప్రతీ ఒక్కరికీ సొంత ఇంటిని కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇల్లు లేకపోతే బతుకు కస్టమవుతుందని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇల్లు ఉంటె సమాజంలో సరైన గౌరవం, గుర్తింపు రెండూ ఉంటాయని, ఆ కోణంలో లబ్ధిదారులు ఆలోచన చేస్తే తప్పక సొంత ఇంటి కల నెరవేరుతుందన్నారు.

## చెరకు ట్రాక్టర్లతో విద్యార్థులకు ముప్పు : ఎంపీపీ

**వంగర, జనవరి 28(వార్త):** పరిమితికి మించి అధిక బరువులతో కూడిన చెఱకు లోడుల ట్రాక్టర్లతో విద్యార్థులు, గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఎంపీపీ యు.సురేష్ ముఖర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరుకు రోడ్లు మీదుగా అత్యధికంగా ఇష్టాను సారంగా చేరుకులోడు తో ట్రాక్టర్లతో కొన్ని నెలలుగా తిరుగు తుండ టం వల్ల స్కూల్లకు రోడ్లు మీదుగా సైకిల్ తో వెళ్తున్న విద్యార్థులు,తదితర వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10 గంటలలోపు మండలంలో గల ఏడు హై స్కూల్, యూపి స్కూలు విద్యార్థులు రోడ్లు మీదుగా సైకిల్ తదితర వాటితోఆయా పాఠశాలలకు రోడ్లు మీదు గుండా వెళ్తున్నారని,ఆసమయంలో అత్యధిక లోడుతో చెఱకు ట్రాక్టర్లను తరలించడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అత్యధిక లోడు తో ఈ చెఱకు ట్రాక్టర్ల ఉదయం 10 గంటలు వరకూ ఇక్కడ నుంచి పెరగ కుండా సంబంధిత అధికాలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# జాతీయ పోటీల్లో రాణించాలి



**పలాస, జనవరి 28(వార్త):** రాష్ట్రంలోని ఎంపికైన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని టెన్నికాయిట్ సంఘ జిల్లా అధ్యక్షుడు మల్లా సంతోష్ ఆశాభావం వ్యక్తం చేశారు. పలాస క్రీడా మైదానంలో గత పది రోజులుగా జరిగిన టెన్నికాయిట్ జాతీయ శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రము నుంచి ఎంపికైన క్రీడాకారులు విజయ బావుటా ఎగరేయాలని కోరారు. శిక్షణలో మరింత రోడ్డు రాటుదేలి విజయం కోసం పోరాట పటిమా చూపాలని చెప్పారు. గెలుపు ఓటములు విజయానికి నాంది కావాలి తప్పితే, క్రీడాకారుడుగా కుంగి పోకూడదని చెప్పారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులు వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో టెన్నికాయిట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు పి.తవిటయ్య, సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.వి.జోగారావు, అథ్లెటిక్స్ సంఘ సాంకేతిక కమిటీ ఛైర్మన్ కె.హరిబాబు, వ్యాయామవిద్య ఉపాధ్యాయులు సీహెచ్ పద్మలోచనం, ఎస్.రామారావు, ఎస్.చంద్రశేఖర్, పి.గజేంద్ర, శిక్షకులు దామోదర్, దిలీప్, తారకేశ్ పాల్గొన్నారు.

## ప్రథమచికిత్సపై అవగాహన



**పలాస, జనవరి 28(వార్త):** బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం శాఖ వారు సీపీఆర్, ప్రథమ చికిత్సలపై మంగళవారం అవగాహన కల్పించారు. సీపీఆర్ అంటే కార్డియోపల్మోనరీ రిససిటేషన్, గుండె ఆగిపోయినప్పుడు లేదా! ఊపిరితిత్తులు శ్వాస తీసుకోని స్థితిలో ఉన్నప్పుడు, వ్యక్తికి సీపీఆర్ చేయడం ద్వారా ఎలా ప్రాణాన్ని కాపాడవచ్చో వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు, ఎముకలు విరిగినప్పుడు ట్రాయాంగిల్ బ్యాండేజ్ ద్వారా ఎలా కట్టు కట్టాలో, తదితర ప్రథమచికిత్స విధానాలు కోసం రెడ్ క్రాస్ సభ్యులు సత్యన్నారాయణ, చైతన్య తెలిపారు. హెచ్ఎం ఎస్వీ రమణారావు, కొయ్యల శ్రీనివాసరావు ఈశ్వరరావు, సుధాకుమారి, పద్మలోచనం పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం.. త్రుటిలో తప్పిన ప్రమాదం

**సంతబొమ్మాళి, జనవరి 28(వార్త):** ఆర్టీసీ బస్సు ప్రయాణం క్షేమం సురక్షితమని ఇది అందరికీ తెలిసిన నినాదమే. ప్రతి ఆర్టీసీ బస్సులో కనిపించి వాక్యమే. టెక్కలి డిపో కి చెందిన ఓ అద్దె బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం డ్రైవింగ్ తో తృటిలో ప్రమాదం తప్పింది.

మండలంలో సీతానగరం గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనానికి ఏపి 39 డబల్యు బి 0178 బస్ డ్రైవర్ ద్విచక్ర వాహనానికి ఢీకొట్టేలోగా ద్విచక్ర వాహనదారుడు తప్పించుకోవడంతో ప్రమాదం తప్పిందని ద్విచక్ర వాహనదారుడు తెలిపారు. వెంటనే ఆర్టీసీ అద్దె బస్సుడ్రైవర్ ను దూకుడుతో అంత నిర్లక్ష్యంగా డ్రైవింగ్ ఏమిటని ప్రశ్నించగా ఆ డ్రైవర్ తృచుగా ప్రవర్తించడంతో వెంటనే ద్విచక్ర వాహనదారుడు టెక్కలి డిపో మేనేజర్ కు, అసిస్టెంట్ మేనేజర్ కు డ్రైవర్ పై ఫిర్యాదు చేశారు. అసిస్టెంట్ డిపో మేనేజర్ ఫిర్యాదును వాట్సాప్ ద్వారా రాతపూర్వకంగా పంపిస్తే, డ్రైవర్ పై చర్యలు చేపడతామని ద్విచక్ర వాహనదారుడు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో కొంతమంది ఆర్ టి సి డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ వాడటం, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని బహిరంగ విమర్శలు ఉన్నాయి. అటువంటి డ్రైవర్ల పై డిపో మేనేజర్లు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ



**వంగర, జనవరి 28(వార్త):** మొక్క జొన్న పంటల కుకత్తెర పురుగు నివారణకు రైతులు చర్యలుతీసుకోవాలని మండల వ్యవసాయాధికారి తట్టికోట కన్నబాబు సూచించారు. మంగళవారం వంగర మండలంలోని మడ్డువలస, అరసాడ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం ను నిర్వహించారు. ముందుగా మొక్క జొన్న పంట చేలను రైతులతో కలసి పరిశీలించారు.అనంతరం ఆ గ్రామాల్లో రైతులతో సమావేశాలుఏర్పాటు చేసి మొక్క జొన్న పంట సాగు విధానం,ప్రస్తుతం మొక్క జొన్న పంటలో కత్తెర పురుగు ఉండటంతో వాటి నివారణ చర్యలు చేపట్టే విధానాన్ని రైతులకు ఆయన వివరించారు. మొక్కజొన్నలో మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడి సాధించ వచ్చని తెలియజేశారు. ముఖ్యంగా మొక్కజొన్న పంటలో ఆశిస్తున్న కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణంలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పద్మజ, పావని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**పలాస, జనవరి 28(వార్త):** బొడ్డపాడు గ్రామంలో పొలంపిస్తుందిరా అనే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పలాస నియోజకవర్గ శాసన సభ్యురాలు గౌతు శిరీష ఆదేశాలునారించి" పొలం పిలుస్తుంది" కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారిని తెప్పల పావని మాట్లాడుతూ రైతుసంక్షేమ ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయంలో మెలకువలు నేర్చుకుని అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడి, రాబడి పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డపాడు గ్రామ మాజీ సర్పంచ్ తామాడ త్రిలోచనరావు, దాసరి శ్రీరాములు, బొడ్డు సింహాద్రి, రాజాం గుణవంతు, కిక్కర ఢిల్లీరావు,గర్తం తులసిరావు,మురుపింటి కుమార్ రాజ్,నాయుడు మోహన్ రావు,రాజాం జానికిరావు,తామాడ నరేష్,నౌగాపు గంగాధర్, బొడ్డు యుగంధర్ , సార సాంబమూర్తి, బొడ్డు పాపారావు, బొడ్డు శ్రీరాములు, గర్తం కామేష్ తదితరులు పాల్గొన్నారు.




# రహదారులకు మోక్షమెప్పుడు?



**-అధ్వానంగా చొర్లంగి,కొమ్ము వలస, జాడుపేట, గొట్టిపల్లి రోడ్లు**

**ఎల్ఎన్ పేట, జనవరి 28(వార్త):** ఎల్ఎన్ పేట మీదుగా జాడుపేట, బిడ్డకపేట, మోదుగవలస జంక్షన్ నుంచి కొమ్ము వలస, గొట్టుపల్లి, గౌరు పొలం గూడా నుంచి చొర్లంగి కి వెళ్లే రహదారులు చాలా అధ్వానంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి మీదుగా రాకపోకలు చేయాలంటే విద్యార్థులు, ప్రజలు నానా అవస్థలు పడాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. చిన్నపాటి వాన కురిస్తే ఈ రహదారి మీదుగా నడవలేని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు మండిపడుతున్నారు. వాహనాలు రాకపోకలు సాగించే రహదారి మరమ్మతులు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎట్టకేలకు హరిదాసు కోనేరుకు సీసీ రోడ్డు

**కొత్తూరు, జనవరి 28(వార్త):** కొత్తూరు గ్రామ పంచాయతీ ప్రజలకు ఎంతో ఉపయోగపడే హరిదాసు కోనేరు ( అద్దె చెరువు ) కు ఎట్టకేలకు మహర్దశ వచ్చింది.స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి మరియు సర్పంచ్ ప్రతినిధి లక్ష్మణరావు ( శర్ల ) ఈ యొక్క పురాతన కోనేరు స్నానాల రేవుల వరకు పంచాయతీ నిధుల నుండి సి సి రోడ్డును వేయడం జరిగినది.గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఈ కొనేరుకు రహదారిని నిర్మించడంతో స్థానిక ప్రజలు పంచాయతీ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క రోడ్డు పనులను సర్పంచ్ ప్రతినిధి లక్ష్మణరావు, మాజీ ఎంపీటీసీ లోతుగడ్డ జనార్దన్, జోగినాయుడు దగ్గరుండి పనులను పరిశీలించారు.





## నీలవేణికి ఉత్తమ అవార్డు

**మందస, జనవరి 28(వార్త):** సమర్థురాలు ఐ.నీలవేణికి ఉత్తమ అవార్డు పొందడం అభినందనీయమని మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావు అన్నారు. మందస మండలంలోని మూలిపాడు గ్రామానికి చెందిన ఐ. నీలవేణి మహిళా పోలీసుగా ఇదే మండలంలోని బహడపల్లి సచివాలయం పరిధిలో పని చేస్తున్నారు. నీలవేణికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అరుదైన గౌరవం దక్కింది. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆమెకు ఉత్తమ బూత్ లెవెల్ అధికారిగా ఎంపికయ్యారు. పలాస నియోజకవర్గంలోని 200 పోలింగ్ స్టేషన్ పరిధిలో నీలవేణి విధులను సక్రమంగా నిర్వహించడంతో పాటు నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో విజయం సాధించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తరుపున సీఎస్ విజయానంద్ చేతుల మీదుగా విజయవాడలో ఆమెకు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా నీలవేణిని మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావు అభినందించారు. కృషి, పట్టుదల, అంకితభావంతో పనిచేసే నీలవేణి రాష్ట్రస్థాయిలో అవార్డు రావడం అభినందనీయమని, మూలిపాడుకు గర్వకారణమన్నారు. ఇదే స్పూర్తితో ఆమె మరిన్ని అవార్డు సాధించాలని ఆకాంక్షించారు.

## పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**పలాస, జనవరి 28(వార్త):** పశు వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని ఐ టి డి పి పలాస అధ్యక్షులు ప్రభుదాసు కోరారు. చినంచల గ్రామంలో మంగళవారం పశు ఆరోగ్య శిబిరాలు ప్రారంభించిరు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమ ప్రభుత్వ దేయముని అన్నారు. రైతులంతా పశు వైద్య శిబిరాలు ద్వారా నటట్టాల నివారణ, నులిపురుగుల మందులు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలోపశు వైద్య మండల అధికారి మధుసూదన్, కంచరన మధుసూదన్ రావు, బమ్మిడి సురేష్ కుమార్ , సత్తార సురేష్ కుమార్, అరియాపల్లి తేజేశ్వరరావు , గ్రామ పెద్దలు కున హేమచలం, కృష్ణారావు, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కింజంగిలో అగ్నాస్త్రం కషాయం తయారీపై అవగాహన

**వంగర, జనవరి 28(వార్త):**కింజంగి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇన్చార్జి ఆర్నేపల్లి సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో రైతులు సమక్షంలో మొక్కజొన్న పంటలో పంటకు నష్టం కలిగిస్తున్న కత్తెర పురుగు నివారణకు అగ్నాస్త్రం కషాయం తయారీపై అవగాహన కల్పించారు. 3 కిలోలు వేప ఆకులు, రెండు కిలోలు పొగాకు కాడలు,రెండు కిలోలు పచ్చి మిరపకాయలు ఒక కిలో వెల్లుల్లి ,లేదా అల్లం వీటిని వేరు వేరు గా దంచి , ఒక పాత్ర లో 5 లీటర్ల నీరు మరియు 10 లీటర్ల ఆవు మూత్రం వేసి అందుకు పై పదార్థాలు వేసి పొయ్యి పైన పెట్టి నాలుగు పొంగులు వచ్చినంత వరకు మరగ బెట్టాలి తరువాత దించి రెండు రోజులు వరకు చల్లార్చి తరువాత వడ కట్టుకుని ఎకరానికి 5 లీటర్ల కషాయం పంట పై పిచికారి చేయాలి అని చెప్పారు ఈ కార్యక్రమంలో వి.పోలినాయుడు, లక్ష్మి , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మినీ కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభం

**కొత్తూరు, జనవరి 28(వార్త):** కొత్తూరు పంచాయతీ స్థానిక మహిళల విజ్ఞప్తి మేరకు మండల ప్రజా పరిషత్ గ్రాంట్ నుండి మహిళల కోసం మినీ కమ్యూనిటీ భవనాన్ని అల్లు వీధి లో మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేసిన వెంటనే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్థానిక మహిళల కోరినందున మంగళవారం మండల వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు కొబ్బరికాయ కొట్టి అల్లు వీధిలో నూతన కమ్యూనిటీ భవనం స్లాబ్ పనులను ప్రారంభించారు. ఎప్పటినుండో కోరుకున్న భవనం ఇప్పటికి నెరవేరడంతో స్థానిక మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## అగ్నిప్రమాదంలో షెడ్ దగ్ధం



**మెళియాపుట్టి, జనవరి 28 (వార్త):** మెళియాపుట్టిలో మంగళవారం బరిడార్లమ్మ వీధికి అనుకుని ఉన్న రహదారి మార్గంలో రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో కర్ర పని చేసే వర్క్ షెడ్డు పూర్తిగా దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే మెలియాపుట్టి మండల కేంద్రంలో స్థానిక స్మశాన వాటికకు వెళ్లే రహదారిలో ఉన్న రాయల మోహన్ రావు ఆచారికి చెందిన కర్రపని చేసే వర్క్ షెడ్లో మంగళవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికులు, యువకులు ఎగిసిపడే మంటల్ని తీవ్ర ప్రయత్నాలు చేసి కొంతమేరకు నిరోధించగలిగారు. అప్పటికే మంటల్లో యంత్ర సామాగ్రి, తదితర ఇతర సామాన్లు సైతం కాలిపోయాయి. సుమారుగా రెండు లక్షల రూపాయలకు పైగా ఆస్తి నష్టం జరిగి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

# త్వరలో వైసీపీ దుకాణం బంద్

*** జగన్‌ను తల్లీ, చెల్లే నమ్మడం లేదు * విశాఖ రైల్వే జోన్‌పై గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం ఏం చేసింది * చంద్రబాబు.. రాష్టానికే బ్రాండ్ * దావోస్ పర్యటనకు ముందే ఏపీకి రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు * అమరావతిలో కట్టడాలకు విశాఖ స్టీల్ ఐరన్ * జూన్‌లోనే తల్లికి వందనం * సిక్కోలు సుందరీకరణ పనులు సత్వరమే పూర్తి * రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించాలి * రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు * అధికారులతో కలిసి పనుల పరిశీలన**

**శ్రీకాకుళం, జనవరి28(వార్త):** త్వరలో వైసీపీ దుకాణం రాష్ట్రం బంద్ అవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జోస్యం చెప్పారు. జగన్‌ను తల్లి, చెల్లి నమ్మడం లేదు.. ఆత్మ, పరమాత్మ కూడా వదిలి వెళ్లిపోతున్నారని వ్యంగ్య బాణాలు వదిలారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉందని, రూ.14 లక్షల కోట్ల అప్పులను వైసీపీ ప్రభుత్వం చూపించిందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలల్లోనే ఎంతో ప్రగతి సాధించామని అచ్చెన్నాయుడు తెలిపారు. వచ్చే నెల 2, 3, 4 తేదీల్లో జరుగనున్న రథసప్తమి వేడుకల సందర్భంగా కొత్తరోడ్డు నుండి అరసవల్లి వరకు జరుగుతున్న సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దావోస్ వెళ్లి ఒట్టి చేతులతో వచ్చారంటూ కొందరు వైసీపీ నేతలు పిచ్చికుక్కల్లా వాగుతున్నారని , దావోస్ పర్యటనకు ముందే రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. అమరావతిలో కట్టడాలకు విశాఖ స్టీల్ ప్లాంట్ ఐరన్‌నే వాడాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. గత ఐదేళ్లు స్టీల్ ప్లాంట్ విషయంలో వైసిపి వాళ్ళు ఏం పీకారని, ఒక్కసారైతే కేంద్రంతో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. విశాఖ రైల్వే జోన్‌కు స్థలం ఇవ్వలేని దద్దమ్మలని మండిపడ్డారు. తమిళనాడుకు చెన్నై... కర్ణాటకకు బెంగళూరు లాగా ఏపీకి చంద్రబాబే ఒక బ్రాండ్ అని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడు నెలల్లో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సూపర్ సిక్స్ ఎత్తేస్తాం అనే వారికి బుద్దుందా... ఒక్కో కార్యక్రమం చేసుకుంటూ ముందుకుపోతున్నామన్నారు. కేంద్రం ఇచ్చిన రోజే.. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా ఇస్తుందన్నారు. జూన్ లోనే తల్లికి వందనం ఇస్తామని తెలిపారు. మత్స్య కార భరోసా ఏప్రిల్ నెలలో ఇవ్వనున్నట్లు



తెలిపారు. శ్రీకాకుళం పట్టణం సుందరీకరణ పనులు సత్వరమే పూర్తి చేస్తామన్నారు. రథసప్తమి వేడుకలు ఎప్పుడూ ఒకరోజు మాత్రమే జరిగేవని, ప్రస్తుతం మూడు రోజులుగా నిర్వహిస్తామని తెలిపారు. సూర్యనారాయణ స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రసాదం స్కీం కింద వంద కోట్ల రూపాయలు మంజూరైనట్లు చెప్పారు. నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. అరసవల్లి దేవస్థానం ప్రాంతాల్లో ఇళ్లు, స్థలాలు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని అచ్చెన్నాయుడు సూచించారు. ఆయన వెంట స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, ఎస్ఈ సుగుణాకరరావు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి. శాంతి శ్రీ, డిపిఓ భారతి సౌజన్య, సూర్య నారాయణ స్వామి దేవస్థానం ఈవో భద్రాజి, తదితరులు పాల్గొన్నారు.





# విస్తరణం

*** పెద్దపాడు రోడ్డు విస్తరణలో ఉద్రిక్తత * పనులను అడ్డుకున్న స్థానికులు * పోలీసులు, స్థానికులు మధ్య వాగ్వాదం, తోపులాట * కొందరిని అదుపులోకి తీసుకుని పనులు ప్రారంభం**


**శ్రీకాకుళం క్రైం, జనవరి 28 (వార్త):** నగరంలోని పెద్దపాడు రోడ్డు విస్తరణలో భాగంగా మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. శ్రీకాకుళం నగరం నుంచి జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు అయిదేళ్ల కిందట పూర్తయినా పెద్దపాడు వద్ద మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. ఈ పనులను ఆర్అండ్‌బీ అధికారులు, రెవెన్యూ, పోలీసు, నగరపాలకసంస్థ, అధికారులు పోలీసు బందోబస్తుతో రోడ్డు విస్తరణలో భాగంగా మంగళవారం తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిని స్థానికులు కొందరు అడ్డుకున్నారు. సమయం కావాలంటు వేడుకున్నారు. అధికారులు ససేమిరా అనడంతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా తోపులాట కూడా చోటుచేసుకుంది. పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకుని పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులకు వ్యతిరేకంగా స్థానికులు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు.



# దివ్యాంగుల సంక్షేమానికి కృషి

**☞ కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు ☞ దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీకి అర్హత గుర్తింపు ☞ వారి నుంచి అర్జీల స్వీకరణ**

**శ్రీకాకుళం, జనవరి 28 (వార్త):** ఎయిర్ పోర్టు అధారిటీ ఆఫ్ ఇండియా, సి.యస్.ఆర్ ఫండ్స్ సహకారముతో దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం శ్రీకాకుళం డివిజన్ పరిధిలోని దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీకి అర్హత గుర్తింపు కార్యక్రమం జిల్లా పరిషత్ సమావేశలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తో కలసి ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగుల వద్దకు వెళ్లి వారి నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. సుమారు రూ 50 లక్షల రూపాయల ఎయిర్ పోర్టు అధారిటీ ఆఫ్ ఇండియా వారి సి.యస్.ఆర్ ఫండ్స్ ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన ఆప్టిమైజ్డ్ వర్క్‌ఫ్లోలు, అత్యంత నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ తయారీ సౌకర్యాలతో అధిక నాణ్యత గల పరికరాలను అర్హులను గుర్తించి అందివ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి సదా అందుబాటులో ఉంటామన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు అందరూ కలసి ఈ కార్యక్రమని నిర్వహించడం జరుగుతుందన్నారు. పలాస, టెక్కలి, శ్రీకాకుళం డివిజన్లలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. త్రిచక్ర, బ్యాటరీ వాహనాలు కావాలని చాలా వరకు దరఖాస్తులు వస్తున్నాయన్నారు. గతంలో అలింకో వారి సహకారంతో రెండుసార్లు క్యాంపులు నిర్వహించడం జరిగిందని అందుకు ఎం పి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో పలువురి కోరిక మేరకు వికలాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ స్వాభిమాన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, అందున వస్తున్న వినతులు సత్వరం పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ సదవకాశం దివ్యంగుల పాలిట గొప్ప వరం అన్నారు. దివ్యాంగులకు వారి అవసరం మేరకు వైద్య నిపుణుల ద్వారా అర్హతను గుర్తించి వారికి అవసరమైన కృత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు,మూడు చక్రాల సైకిల్, వాకింగ్ స్టిక్స్, తదితర ఉపకరణాలను మంజూరు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ఎయిర్ పోర్టు అధారిటీ ఆఫ్ ఇండియా వారి సి.యస్.ఆర్ ఫండ్స్ సహకారముతో నిర్వహించడం జరుగుతున్నదన్నారు. అర్హత గుర్తించిన ఒకటిన్నర నెలలోపు పూర్తి స్థాయిలో ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ అవయవ లోపాలున్న దివ్యంగులకు కృత్రిమ అవయవ పరికరాలు, సహాయక ఉపకరణాలను అందించే బృహత్తర కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిందన్నారు. ఒక మంచి ఆలోచనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కార్యరూపమే ఎయిర్ పోర్టు అధారిటీ ఆఫ్ ఇండియా వారి సి.యస్.ఆర్ ఫండ్స్ సహకారం అన్నారు. జిల్లాలో ఉన్న దివ్యంగులు అందరూ.. ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీకి అర్హత గుర్తింపు కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ ఏడి కవిత, కార్యాలయ సిబ్బంది వివిధ మండలాల నుండి విభిన్న ప్రతిభావంతులు హాజరైయారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546